నివాళి అర్పించిన పువ్వాడ..

నివాళులు అర్పిస్తున్న పువ్వాడ

ఖమ్మం, మార్చి 31: నగరానికి చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ మందా కృష్ణ తల్లి శేషకుమారి మృతి చెందారు. కృషి భవన్ వద్దగల ఆమె ఇంటికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం వెళ్లారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు బచ్చు విజయ్ కుమార్, వల్లభనేని రామారావు, కాటా సత్యనారాయణ బాబ్జీ, గోలి అనూప్ తదితరులు పాల్గొన్నారు.

పువ్వాడ పరామర్శ

ఖమ్మం, మార్చి 31: బీఆర్ఎస్ నగర యువజన నాయకుడు బెల్లంకొండ దిలీప్ తండ్రి బెల్లంకొండ వెంకన్న ఇటీవల మృతి చెందారు. తీ టౌన్ పీఎస్ఆర్ రోడ్డులోగల దిలీప్ ఇంటికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం వెళ్లారు. వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి, కుటుంబీకులను పరామర్శించారు.

8 నుంచి సమ్మేటివ్-2 పరీక్షలు

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 31: జిల్లాలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో అన్ని తరగతుల విద్యార్థులకు ఈ నెల 8 నుంచి సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు జరుగుతాయని డీఈవో సోమశేఖర శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత 'కీ' సెంటర్లలో ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను ప్రధానోపాధ్యాయులు ఈ నెల 2 నుంచి తీసుకోవాలని ఆదేశించారు. 1 నుంచి 5 తరతులకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు; 6, 7 తరగతులకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు; 8, 9 తరగతులకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పరీక్షలు నిర్వహించాలని షెడ్యూల్ ప్రకటించారు. ఈ నెల 19వ తేదితో ఈ పరీక్షలు ముగుస్తాయి. ఆ వెంటనే సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వాలని ఆదేశించారు.

సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో చిలుకూరు విద్యార్థికి సీటు

మధిరరూరల్, మార్చి 31: సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఎంట్రన్స్ ఫలితాల్లో మండలంలోని చిలుకూరుకు చెందిన విద్యార్థి కుక్కల అభిషేక్‌కు సీటు లభించింది. హైదరాబాద్ గౌలిదొడ్డి సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో రెండు లెవెల్స్‌లో ఈ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీటు సంపాదించాడు. ప్రతిభ కలిగిన ఈ కళాశాలలో సీటు సాధించడంపై అభిషేక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఊట్ల శంకర్‌రావు, ఉపాధ్యాయులు వీ.రాధాకృష్ణ, వై.సుధాకర్, భూలక్ష్మి, కళావతి, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ నిడమానూరి వంశీసంధ్య, గ్రామస్తులు అభినందించారు.

ఆపదలో ఆపన్న హస్తం

ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

ఖమ్మం రూరల్, మార్చి 31: ఒక్కటి కాదు రెండు కాదు మూడు దశాబ్దాల స్నేహబంధం, పెద్దగా సెటిల్ కాకున్నా ఊర్లోనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సాటి స్నేహితుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకున్న వారు ఒక్కటై తమ వంతు ఆర్థిక సాయం అందించి స్నేహబంధం ఎప్పటికీ చెరిగిపోదు అని నిరూపించారు. పూర్తి వివరాలు.. మహాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన బత్తిని రమేశ్ దంపతులు కొద్ది సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం మండలంలోని పల్లెగూడెం వచ్చి జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో రమేష్ కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు, ఇతర సమస్యలు రావడంతో విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులైన జయ్యారం వాసులు ఏ ప్రసాద్, అక్కినపల్లి నరసయ్య, ఎల్ది శ్రీనివాస్, ఆర్ వెంకన్న, సులోచన, స్వరూప, వెంకటమ్మ, పద్మ, రమేష్ తక్షణ సాయంగా రూ.20 వేలు అందజేశారు.

'ఖమ్మంలోనూ కమల వికాసం'

ఖమ్మం, మార్చి 31: ఈసారి ఖమ్మంలో బీజేపీ గెలిచి, చరిత్ర సృష్టిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్ అన్నారు. నగరంలో ఆదివారం పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి కూడా మోదీ సర్కార్ వస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ.. తనకు ఒక్కసారి అవకాశమిస్తే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ప్రభారి శ్రీకాంత్, గల్లా సత్యనారాయణ, నంబూరి రామలింగేశ్వర రావు, రంగా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అనసూయమ్మ దంపతుల సేవలు మరువలేనివి

మాట్లాడుతున్న రాయల నాగేశ్వరరావు

తిరుమలాయపాలెం, మార్చి 31: మండలంలోని పిండిప్రోలుకు చెందిన దొండేటి రామచంద్రయ్య-అనసూయమ్మ దంపతుల సేవలు మరువలేనివని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ రాయల నాగేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని పిండిప్రోలులో ఆదివారం జరిగిన అనసూయమ్మ సంస్మరణ సభలో ఆయన రామచంద్రయ్య దంపతుల సేవలను కొనియాడారు. కొమ్ము శ్రీను, పొన్నం వెంకటేశ్వర్లు, ఎస్‌డీ జియాఉద్దీన్, షేక్ బహీరుద్దీన్, దొండేటి శ్రీనివాసరావు, కొండ బాల కరుణాకర్, దొండేటి ఆనందరావు, అంగిరేకుల నర్సయ్య పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

చర్చిల్లో క్రీస్తు పునరుత్థాన వేడుకలు

ఈస్టర్ వేడుకలు ఆదివారం సంబురంగా జరిగాయి. ఏసుప్రభు సమాధి నుంచి సజీవుడై పునరుత్థానం చెందిన రోజును ఈస్టర్‌గా విశ్వాసులు జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని చర్చీల్లో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈస్టర్ దైవ సందేశాన్ని బిషప్‌లు, పాస్టర్లు, ఫాదర్లు సంఘస్తులకు దైవ సందేశాన్ని అందించారు. – నెట్‌వర్క్

చింతకాని : ప్రొద్దుటూరు పురాతన చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

కొవ్వొత్తులతో ప్రార్థన చేస్తున్న ఫాదర్ యేసురత్నం

సత్తుపల్లి : దైవ సందేశం ఇస్తున్న పాస్టర్ నరేశ్‌జోషి

ఖమ్మం : ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

ఎర్రుపాలెంలో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

ఖమ్మం : ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

పెనుబల్లి : వీఎం.బంజరలో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

సత్తుపల్లి : ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

ఖమ్మం : ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

క్రీస్తు పాటలు ఆలపిస్తున్న సంఘస్తులు

ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

విజ్ఞానశాస్త్ర అంశాలపై వినూత్న విశ్లేషణ

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రశంసాపత్రం అందజేత

ప్రశంసాపత్రం అందుకుంటున్న విశ్వశాంతి విద్యార్థులు

సత్తుపల్లి టౌన్, మార్చి 31 : నిత్యజీవితంలో మనకు తెలిసిన అనేక సాధారణ అంశాల వెనుక గల విజ్ఞాన విషయాలపై పట్టణానికి చెందిన విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు వినూత్న విశ్లేషణ జరిపి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసాపత్రం సాధించారు. ఆదివారం ఉదయం విశ్వశాంతిలో జరిగిన కార్యక్రమంలో 62 మంది విద్యార్థులు నిత్య జీవితానికి సంబంధించి 62 విషయాలను వివరిస్తూ వాటి వెనుక ఉన్న సైన్స్ కారణాలను విశ్లేషణ చేస్తూ ఆయా అంశాలకు సంబంధించి వీడియోలను ప్రదర్శించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులుగా ఖమ్మం నుంచి శ్రీనివాస్, సత్తుపల్లి నుంచి బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా సైన్స్ ఉపాధ్యాయులు ప్రసాద్, శేషకుమార్ వ్యవహరించారు. కార్యక్రమం అనంతరం సంస్థ తరపున తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసాపత్రం అతిథులు పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, విద్యావేత్త, విద్యా సంస్థల అధిపతి లక్కినేని ప్రసాద్, మధుసూదన్‌రాజు, సత్యనారాయణ, నీలాద్రి ఆలయకమిటీ డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాస్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మామిడి తోటకు నిప్పు.. అదుపు చేసిన ఫైర్ సిబ్బంది

నాగులవంచలో మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

చింతకాని, మార్చి 31: మండల పరిధిలోని నాగులవంచ గ్రామం సమీపంలోని వంకాయలపాటి రామయ్యకు చెందిన మామిడి తోటకు ఆదివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. అప్రమత్తమైన చుట్టుపక్కల పొలాల రైతులు ఫైర్‌స్టేషన్‌కు ఫోన్‌చేశారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, చింతకాని పోలీసులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా యలమద్ది వెంకటేశ్వర్లు

ప్రమాణ స్వీకారం చేస్తున్న యలమద్ది వెంకటేశ్వర్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 31: పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా యలమద్ది వెంకటేశ్వర్లును నగరంలోని కార్యాలయంలో ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, పీఆర్టీయూ నాయకులు రవీందర్ రెడ్డి, మోత్కూరి మధు, ఆర్.రంగారావు, సిహెచ్.ప్రసాద్, పి.వెంకటేశ్వరరెడ్డి, రత్నాకర్, హుస్సేన్, కట్టా శేఖర్, బ్రహ్మారెడ్డి, జయమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బోనస్ క్వింటాకు రూ.500లు ఇవ్వాలి

మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరాటౌన్, మార్చి 31 : ధాన్యం బోనస్ క్వింటాకు రూ.500లు ఈ సీజన్ నుంచి రైతులకు అందించాలని, ధరణి రైతుబంధుపై రైతు సంఘాలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, ఈ విడత రైతుబంధు డబ్బులు ఎలాంటి మినహాయింపు లేకుండా వందశాతం రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన స్టడీ సర్కిల్‌లో బొంతు రాంబాబు మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వంపై రైతులు గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారు అన్నారు. ధరణి, రైతుబంధు విధివిధానాలు రూపకల్పన కంటే ముందే రైతు సంఘాలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, ప్రజల అభిప్రాయం మేరకు విధానాలు రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో వైరా మాజీ ఎంపిపి బొంతు సమత, తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు, పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్య ప్రాముఖ్యతపై వీధి నాటకం

వీధి నాటకం నిర్వహిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

వైరారూరల్, మార్చి 31: మండలంలోని వల్లాపురంలో మహిళా విద్య యొక్క ప్రాముఖ్యతపై అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆదివారం వీధి నాటకం వేశారు. ప్రాజెక్ట్‌లో భాగంగా ఏడు నెలలుగా విద్యార్థులు వల్లాపురంలో పరిశోధన చేస్తున్నారు. కృపావలి, సంజనా, తేజశ్విని, సింధూజా, టి.రాణాప్రతాప్, టి.రమ, వలరాజు, తులసి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు

మధిరరూరల్, మార్చి 31 : ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాధు సమాధానంపై ఆదివారం ఫోక్సో కేసు నమోదు చేశారు. వివరాల్లోకెళ్తే.. హెచ్ఎం సమాధానం 9, 10 తరగతుల విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఈ నెల 27వ తేదీన విద్యార్థినుల తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. దీంతో పత్రికల్లో ఈ నెల 28న హెచ్ఎంపై కథనాలు ప్రచురమయ్యాయి. అయితే దీనిపై బాధిత విద్యార్థినుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందకపోవడంతో మధిర పట్టణ పోలీసులు కేసు నమోదు చేయలేదు. పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన ఫోక్సో అధికారులు శనివారం మడుపల్లి పాఠశాలకు వెళ్లి రహస్యంగా విద్యార్థినులను విచారించారు. తమపట్ల అసభ్యంగా వ్యవహరించినట్లు కొంతమంది విద్యార్థినులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో హెచ్ఎం సమాధానంపై ఫోక్సో కేసు నమోదు చేశారు.

టీఎస్‌డబ్ల్యు ఐడీసీ చైర్మన్‌కు సన్మానం

విజయ్‌బాబును సత్కరిస్తున్న నాయకులు

సత్తుపల్లి, మార్చి 31: ఇటీవల టీఎస్‌డబ్ల్యు ఐడీసీ చైర్మన్‌గా నియమితులయిన మువ్వా విజయబాబుని ఆదివారం ఆయన నివాసంలో కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాకప్పి సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ స్టేట్ నామినేటెడ్ పోస్టు మువ్వాకు దక్కడం ఆనందంగా ఉందన్నారు. దొడ్డా రాజేంద్రప్రసాద్(అమ్ములు), కిషోర్, కాసిని వెంకటేశ్వరరావు, సాంబ, చెన్నకేశవరావు, సాయి, సత్యబాబు పాల్గొన్నారు.

మతతత్వ పార్టీలను ఓడించాలి

వైరాటౌన్, మార్చి 31 : సమాజాన్ని మార్చేందుకు మతతత్వ పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కమ్మం జిల్లా నాయకులు సీవై.పుల్లయ్య పిలుపునిచ్చారు. నేడు దేశంలో బీజేపీ ఆర్ఎస్ఎస్ ఓట్ల లబ్ధి కోసం శ్రీరాముడిని క్యాండెట్ ప్రచారం చేయడం సరైంది కాదని ఆయన విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించేందుకు లౌకిక శక్తులు ఐక్యం కావాలని ఆయన అన్నారు. అనంతరం వైరాలో విక్రమ్‌భవనంలో కారల్ మార్క్స్ స్టడీ సర్కిల్ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.అర్జున్‌రావు, తాళ్ళ శ్రీను, మేడికొండలరావు పూర్ణకంటి సైదుబాబు, కన్నెగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.